వెలిగొండ ప్రాజెక్టు త్వరలో జాతికి అంకితం

● వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దారవీడు: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నట్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. తోకపల్లిలో శ్రీ సద్గురు యోగానంద నరసింహస్వామి, 68వ పుట్ట తిరునాళ్ల సందర్భంగా స్వామి వారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దివంగత నేత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాట కచ్చేరి బుధవారం రాత్రి ఏర్పాటు చేశారు. తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలంటే వెలిగొండ ప్రాజెక్టుతోనే సాగు, తాగునీరు అందించి ప్రజల ఆకాంక్ష నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలో వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని భరోసా ఇచ్చారు. టీడీపీ హయాంలో ప్రతి పథకం అందాలన్నా జన్మభూమి కమిటీ ఇళ్ల వద్దకు తిరగాల్సి వచ్చేదని, లేదంటే పచ్చ కండవా కప్పుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, కేవలం అర్హత ఉంటే ఎంత మందికైనా పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అబాద్ధాలు, అభివృద్ధికి మధ్య పోటీ అని, పెత్తందారుపై గెలవాలంటే పేదలంతా ఏకం కావాలనే విషయం గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికల ముందు లేనిపోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మాటతప్పిన చంద్రబాబును నమ్మి మోసపోవద్దని తాటిపర్తి విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవని, అందరూ కలిసికట్టుగా పని చేసి మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన అవశ్యకత అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ గాలికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బేజారవుతున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న వెస్సార్ సీపీ ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని, మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను తాటిపర్తి కోరారు. ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ దుగ్గెంపుడి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల అవులయ్య యాదవ్, నాయకులు సరాల రామచంద్రయాదవ్, సొంటి నాగార్జునరెడ్డి, మేకల కాశయ్య, జిల్లెల పెరిరెడ్డి, మేకల లక్ష్మినారాయణ, సొంటి వెంకటేశ్వరరెడ్డి, పంది గురవయ్య, వెన్నా శివకృష్ణారెడ్డి, షేక్ బుజ్జి, సాయికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
● అర్ధవీడులో వైఎస్సార్ సీపీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం



ఎమ్మెల్యే కేపీకి స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

అర్ధవీడు (కంభం): నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం అర్ధవీడు మండల వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. భారీ గజమాలతో సత్కరించి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 175కు 175 నియోజకవర్గాలు గెలుపొందాలన్న లక్ష్యంతో ఉన్నారని, అందులో భాగంగా పలుచోట్ల అభ్యర్థుల మార్పులు జరిగాయని, ఆ నేపథ్యంలో తనకు గిద్దలూరు నియోజకవర్గానికి పంపించారన్నారు. గిద్దలూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీకి కంచుకోట లాంటిదని, రానున్న రెండు నెలలు అందరూ సైనికుల్లా పనిచేసి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎం చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, కంభం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తెల్ల కృష్ణారెడ్డి, వసంతమ్మ పాల్గొన్నారు.



మిషనరీని ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఏ పాటిదో ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉపకరణాలే నిదర్శనమని దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీబీపీ, ఈఎస్ఆర్, టీబీ టెస్టింగ్, ఆర్‌టీపీసీఆర్ మిషన్లను ఆయన గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అందుబాటులో లేని రక్త పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చేసే విధంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన మిషన్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ ఎస్ఎం బాషా, వైద్యాధికారి పి.ప్రవీణ్, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, బీసీ కార్పొరేషన డైరెక్టర్ ఎస్.రాజయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, మండల పార్టీ కన్వీనరు వైవీ సుబ్బయ్య, ఎంపీటీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నరసయ్య, సొసైటీ ప్రెసిడెంటు పోతిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శివారెడ్డి



శివారెడ్డి (ఫైల్)

మార్కాపురం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా మార్కాపురం మండలం చింతకుంట గ్రామానికి చెందిన మందటి శివారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న తనకు పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. సీఎం వైఎస్ జగన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉయ్యాలవాడకు భారతరత్న ప్రకటించాలి

గిద్దలూరు రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారత రత్న ప్రకటించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకుడు బీఎస్ నారాయణరెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని వితాసుబ్బరత్నం కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నరసింహారెడ్డి నడయాడిన నరవ కొండపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. యుద్ధంలో మరణించిన కుటుంబాల వారికి, నరసింహారెడ్డితో పాటు పోరాటంలో పాల్గొన్న బోయ, వడ్డెర కులస్తులకు గుర్తుగా నాయకులను సత్కరించారు. ఏపీ టూరిజం రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, వేమన సేవా సమితి అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డి, డాక్టర్ జీకే మోహన్‌రెడ్డి, రెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం వలంటీర్ వ్యవస్థ



వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ



అర్ధవీడులో వలంటీర్‌ను సన్మానిస్తూ..

● గిద్దలూరు ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: ప్రజల వద్దకే పాలన చేరాలన్న సంకల్పంతో సచివాలయం, వలంటీర్ల వ్యవస్థను స్థాపించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి సంక్షేమ ప్రదాతగా నిలిచారని గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం కంభంలో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలంటీర్లుగా సేవలందించినందుకు వారికి సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పేరుతో ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసపంత్రాలు అందజేసి వారిని ఎమ్మెల్యే కేపీ సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్న వారదులు సంక్షేమ సారథులుగా మారారన్నారు. సంక్షేమ పథకాల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా అందని పరిస్థితుల నుంచి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే స్థితికి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. ఒకటో తేదీనే ఇంటి వద్దకు పింఛను ఇచ్చే ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, జ్యోష్నులు, చుంచు సుధాకర్ పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): వలంటీర్ వ్యవస్థతో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరుతున్నాయని గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం అర్ధవీడులో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలంటీర్లను సన్మానించి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఓ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు. ప్రభుత్వం సచివాలయాలు, వలంటీర్ల ద్వారా అందిస్తున్న సంక్షేమ పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమారు, మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

దర్శి: మండలంలోని లింగన్నపాలెం గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వరరెడ్డికి రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అందజేశారు. వెంకటేశ్వరరెడ్డికి రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స కోసం నగదు చెక్‌ను ఇచ్చారు. ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటా

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



మత్స్యకారులతో మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

దర్శి: సొసైటీ చెరువుల్లో చేపల పెంపకం ద్వారా జీవించే మత్స్యకారులకు అండగా ఉంటానని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సూచించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో తూర్పువీరాయపాలెం, పులిపాడు సొసైటీలకు చెందిన మత్స్యకార సంఘ నాయకులు గురువారం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. శివప్రసాద్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో మత్స్యకారులందరూ తనకు అండగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల కుటుంబాలకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. కోడిగ బ్రహ్మయ్య, కొండలు, గొంది అప్పిరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం ఎంపీపీ రాజీనామా

మార్కాపురం రూరల్: మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను జిల్లా పరిషత్ సీఈవోకు పంపారు. అనారోగ్య కారణాలతో పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తన లేఖలో పేర్కొన్నారు.

సంక్షేమం కొనసాగేలా ఆశీర్వదించండి

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ఎమ్మెల్యే అన్నా రాంబాబును సన్మానిస్తున్న పాస్టర్లు

మార్కాపురం: గడిచిన నాలుగున్నరేళ్లలో పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే అన్నాను గురువారం ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇచ్చి మంచి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలుంటే తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి జె.లాజరస్, మార్కాపురం టౌన్ అండ్ రూరల్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షాలేమ్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

'సానికొమ్ము' సేవలు స్మరణీయం



భూమిపూజలో పాల్గొన్న అన్నా, ఉడుముల



శంకుస్థాపనలో జంకె వెంకటరెడ్డి

● పొదిలిలో మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి విగ్రహానికి భూమిపూజ
● హాజరైన ఏపీఐఐసీ చైర్మన్ జంకె, ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సానికొమ్ము పిచ్చిరెడ్డి ఈ ప్రాంతానికి చేసిన సేవలకు గుర్తుగా ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. గురువారం పొదిలి పెదబస్టాండ్ సెంటరులో మాజీ ఎమ్మెల్యే డాక్టరు పిచ్చిరెడ్డి విగ్రహ శంకు స్థాపన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డితో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసులురెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, పార్టీ నేతలు జి.శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, కె.నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, యక్కలి శేషగిరిరావు, యర్రం వెంకటరెడ్డి, వినోద్, పి.శ్రీనివాసులు, జాకీర్, ఫిరోజ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు జర్సీల పంపిణీ



జర్సీలు అందిస్తున్న బూచేపల్లి

దర్శి: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొన్న ఖోఖో జట్టు రాష్ట్రస్థాయిలో విజయం సాధించింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కప్‌ను అందుకుంది. ఈ సందర్భంగా స్థానిక బూచేపల్లి నివాసంతో ఖోఖో జట్టును అభినందించి వారికి జర్సీలను బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కోడలు నందినీలు అందజేశారు. వెంకాయమ్మ మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో మరింత ముందుకు వెళ్లాలని సూచించారు.

ఒంగోలు మీటింగ్‌కు తరలిన పాస్టర్‌లు

దర్శి: ఒంగోలులో గురువారం జరిగిన జిల్లాస్థాయి పాస్టర్‌ల సమావేశానికి దర్శి నియోజకవర్గానికి చెందిన సుమారు 200 మంది పాస్టర్‌లు తరలి వెళ్లారు. సమావేశానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనత్త వైఎస్ విమలారెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, దర్శి రీజియన్ గ్రేస్ పాస్టర్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటూరి కృపానందం, కార్యదర్శి ఎస్.ఏసన్న, దర్శి రీజియన్ పాస్టర్స్ ప్రెయర్ ఫెలోషిప్ అధ్యక్షుడు డేవిడ్ ఆర్సన్, పాస్టర్స్ సంఘ నాయకులు ఏసుదాసు, నరేంద్రకుమార్, కిరణ్‌బాబు, కోటయ్య, జీఎస్ పాల్ ఉన్నారు.

స్పెల్‌బీ పోటీల్లో జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్పెల్‌బీ పోటీల్లో బహుమతులు సాధించినట్లు హెచ్ఎం సుధాకర్ గురువారం తెలిపారు. ఇటీవల మార్కాపురంలోని సాయిబాలాజీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ పోటీల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎ.మోహన కృష్ణ, లావణ్య ద్వితీయ బహుమతి పొందినట్లు హెచ్ఎం వివరించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు డి.మస్తానయ్య, జి.శ్రీనివాసులును ఆయన అభినందించారు.

విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ఇంటర్మీడియెట్ బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు యువ ప్రగతి సంస్థ గురువారం స్టడిమెటీరియల్ పంపిణీ చేసింది. సంస్థ అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు శ్రద్ధగా విద్యను అభ్యసించాలని కోరారు. ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి

రాచర్ల: గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మండలంలోని ఆకవీడు, రాచర్ల గ్రామాల్లోని గ్రంథాలయాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలను ఆకర్షించే వారికి సభ్యత్వం ఇచ్చి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని గ్రంథపాలకులకు వివరించారు. ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులను కలిసి సెస్ బకాయిలు వెంటనే వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం అకవీడు, రాచర్ల గ్రంథాలయాల్లోని రికార్డులు, ఫర్నిచర్, పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రాచర్ల గ్రంథపాలకుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.